# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 30 ,ప్రజా జ్యోతి:** ప్రజావాణి లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 31 | మార్చి | 2026 ◆ పేజీలు : 7



# ఆ ఒక్కరికి ... నిబంధనలు వర్తించవా?

- 4 గురు క్లర్క్ లు బదిలీ
- ఒకరు బదిలీపై వెళ్ళని వైనం
- ఆ ఒక్కరిని ఆపుతుందేవరో?
- ఇదేమి న్యాయమని ప్రశ్నిస్తున్న కార్మికులు?
- అందరికి ఒకే నిబంధనలు ఉండవా!
- ఆ ఒక్కరికి ప్రత్యేక అనుమతులా?
- జర స్పందించరూ!

**ఇల్లందు, మార్చి 30, ప్రజాజ్యోతి:** సాధారణంగా ప్రభుత్వ రంగ సంస్థల్లో నిబంధనలు ఒకేలా ఉంటాయని, సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో మాత్రం ఆ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడి అధికారులు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గత కొన్ని రోజుల క్రితం ఇల్లందు ఏరియాలో నలుగురు క్లర్క్ లను వారు పనిచేస్తే స్థానాల నుండి పలు విభాగాలకు బదిలీ చేయడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ఆ నలుగురు క్లర్క్ లలో ముగ్గురు వారిని బదిలీ చేసిన స్థానాలకు వెళ్లారు. కానీ ఒక్కరూ మాత్రం అదే విభాగంలో తిష్టవేసి కూర్చున్నారని పక్కా సమాచారం. ఆ ఒక్క క్లర్క్ బదిలీ అయినా విభాగానికి వెళ్లకుండా గతంలో పనిచేసిన విభాగానికి చెందిన కొందరు చక్రం తిప్పినట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. నలుగురు క్లర్క్ లను బదిలీ చేసిన క్రమంలో ముగ్గురు మాత్రమే వారి వారి విభాగాలకు వెళ్లడం, ఒక్కరు మాత్రం పాత స్థానంలోనే ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది. దీంతో సింగరేణి సంస్థ ఉన్నతాధికారుల దృష్టిలో లేకుండానే ఆ విభాగానికి చెందిన కొందరు ఆ ఒక్క క్లర్క్ ను అక్కడే నిలిపి వేసినట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇంతలా ఆ ఒక్క క్లర్క్ కు మాత్రం సంస్థ నిబంధనలను వర్తించవా అని పలువురు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన శాఖ అధికారులు స్పందించి బదిలీ అయిన నలుగురు క్లర్క్ లను వారి వారి స్థానాలకు వెళ్లేలా చూడాలని పలువురు కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

# రేగళ్ల పీహెచ్‌సీపై కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ



- నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఆదేశాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 30, ప్రజా జ్యోతి:** జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. సోమవారం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆకస్మికంగా సందర్శించిన ఆయన, అక్కడి వైద్య సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యం, సౌకర్యాలపై నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ప్రయోగశాలలో నిర్వహిస్తున్న పరీక్షల విధానాన్ని పరిశీలించి, పరీక్షలు నాణ్యతగా నిర్వహించాలని సూచించారు. అలాగే మందుల గిడ్డంగిని తనిఖీ చేసి, అవసరమైన అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని

మిగతా 2 లో...

# గిరిజన గర్భిణీలకు వరంగా రేడియాలజీ సేవలు

- జిల్లా లో అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో అందుబాటులో శిశు లోపాల గుర్తింపు స్కాన్



2 లో...

# ఆదివాసీల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చూడాలి

- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్



**భద్రాచలం టౌన్ మార్చి 30 ప్రజా జ్యోతి,** వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి ఆదివాసి గిరిజన కుటుంబాలు ఎంతో నమ్మకముతో తమ సమస్యలను విన్నవించుకోవడానికి గిరిజన దర్బార్లో దరఖాస్తులు చేసుకుంటారని, ఆదివాసి గిరిజన కుటుంబాలకు సంబంధిత యూనిట్ అధికారులు వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత యూనిట్ అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల

మిగతా 2 లో...

## రేగళ్ల పీహెచ్‌సీపై కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ



(మొదటి పేజీ తరువాయి...)

అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో రోజువారీ ఓపీకి హాజరయ్యే రోగుల సంఖ్యపై వివరాలు తెలుసుకున్నారు. రక్త పరీక్షల కేంద్రంలో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలు, అందుబాటులో ఉన్న టీకాల పరిస్థితిపై కూడా ఆరా తీశారు. అత్యవసర సేవల స్థితిగతులు, అవసరమైన ఔషధాల లభ్యతపై సమగ్రంగా విచారణ చేశారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా కుక్క కాటుకు గురైన ఓ బాలుడిని కలెక్టర్ పరామర్శించి, అతనికి అందిస్తున్న చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సమర్థవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వైద్య సేవల మెరుగుదలకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ తనిఖీలో మెడికల్ ఆఫీసర్ స్వప్న, టీపీఎంఓ, ఫార్మసిస్ట్, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)



అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖాధికారి ర వీంద్రనాథ్‌ల తో కలిసి కలెక్టర్ ప్రజల విన తిప త్రాల ను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా అందించగా వాటిని పరిశీలించిన కలెక్టర్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు కొత్తగూడెం మేదర బస్తీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ వహాబ్, అశ్వరావుపేట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 911/33లో 5.00 గుంటల రిజిస్టర్ భూమి తన పేరున ఉన్నప్పటికీ, ఆర్ఎస్ఆర్ సమస్య కారణంగా పట్టాదారు పాస్‌పుస్తకం అందలేదని తెలిపారు. తన పేరున పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం భూభారతి విభాగానికి ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన ఆంగోతు సంతులాల్, సర్వే నంబర్ 239/282లో వ్యవసాయ భూమి ఉన్నదని, గతంలో ఇంద్రజల ప్రభ పథకం కింద బోరు , విద్యుత్ మంజూరు అయినప్పటికీ, మోటార్ మీటర్‌కు సర్వీస్ నంబర్ ఇవ్వలేదని తెలిపారు. తన విద్యుత్ కనెక్షన్ కొనసాగించేలా సర్వీస్ నంబర్ మంజూరు చేయాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి విద్యుత్ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. అల్లపల్లి మండలం చెలగట్టు గ్రామానికి చెందిన కొమరం సారమ్మ, తన భర్త మరణంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని, పీజీ (ఎంఏ) వరకు చదువుకున్న తన కుమార్తెకు ఉపాధి కల్పించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కు ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మేదరబస్తీ 53వ డివిజన్‌కు చెందిన శ్రీనివాస్, గత ఎనిమిదేళ్లుగా తమ ఇంటికి కిన్నెరసాని మంచినీటి సరఫరా నిలిచిపోయినప్పటికీ నీటి బిల్లులు విధిస్తున్నారని తెలిపారు. నీటి బిల్లులను రద్దు చేసి కొత్త కనెక్షన్ మంజూరు చేయాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎండార్స్ చేశారు. పినపాక, ఏడుళ్ల బయ్యారం, జానంపేట టి. కొత్తగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు, రంజాన్ , బక్రీద్ పర్వదినాలలో సామూహిక నమాజ్ నిర్వహించేందుకు తగిన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈద్గా స్థలం కేటాయించాలని కోరుతూ సమర్పించిన దరఖాస్తును పరిశీలించి పినపాక తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు పాల్గొన్నారు.

# గిరిజన గర్భిణీలకు వరంగా రేడియాలజీ సేవలు

- **జిల్లా లో అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో అందుబాటులో శిశు లోపాల గుర్తింపు స్కాన్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 30, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ వైద్య రంగం మరో కీలక మైలురాయిని అధిగమించింది. జిల్లా వ్యాప్తంగా అన్ని ఏజెన్సీ ఆసుపత్రుల్లో రేడియాలజిస్టులను నియమించి శిశు లోపాల గుర్తింపు కోసం అవసరమైన ఆధునిక స్కానింగ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు కొత్త రికార్డు సృష్టించాయి. దూర ప్రాంతాలు గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన మాతృశిశు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా అధికారులు తీసుకున్న చర్యలు ఫలితాన్నిస్తున్నాయి. ఇప్పటికే ప్రధాన ఆసుపత్రుల్లో ప్రసూతి వైద్యులను నియమించడం ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రసూతి సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయి. ఫలితంగా ప్రతి నెల ప్రసవాలు శస్త్రచికిత్సలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు మరియు ఇతర మాతృ సేవలు పెరిగాయి. ఈ క్రమంలో రేడియాలజీ సేవలను మరింత బలోపేతం చేస్తూ భద్రాచలం ఎల్లందు పాల్వంచ మణుగూరు ఆసుపత్రుల్లో ఇప్పటికే శిశు లోపాల గుర్తింపు స్కాన్ సేవలు అందుబాటులో ఉండగా అశ్వారావుపేట చర్ల ప్రాంతాల్లో రేడియాలజిస్టుల కొరత ప్రధాన సమస్యగా నిలిచింది. గత కలెక్టర్ జితేష్ పాటిల్ , జిల్లా వైద్య ఆరోగ్య సేవల అధికారి డాక్టర్ రవి బాబు ప్రయత్నాలతో స్కానింగ్ యంత్రాలు సమకూర్చబడగా ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్ చొరవతో కొత్త రేడియాలజిస్టును అశ్వారావుపేట చర్ల ఆసుపత్రులకు నియమించి ఈ లోటును పూర్తిగా అధిగమించారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో రేడియాలజిస్టులను నియమించడం క్లిష్టమైన పని అయినప్పటికీ జిల్లా పరిపాలన పట్టుదల సమన్వయంతో ఈ సవాల్‌ను విజయవంతంగా ఎదుర్కొని జిల్లాలోని ఆరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి స్థాయిలో రేడియాలజీ సేవలను అందుబాటులోకి తీసుకురావడం విశేషం. ఇప్పటి వరకు మాతృ సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ శిశు లోపాల గుర్తింపు స్కాన్ లేకపోవడం ఒక లోటుగా ఉండగా ఇప్పుడు ఈ సౌకర్యం అందుబాటులోకి రావడంతో గర్భిణీలు పూర్తి స్థాయి సేవలను తమ ప్రాంతాల్లోనే పొందగలుగుతున్నారు. గర్భంలోని శిశువు అవయవాల అభివృద్ధిని పరిశీలించి పుట్టుకలో వచ్చే లోపాలను ముందుగానే గుర్తించేందుకు ఈ స్కాన్ ఎంతో ఉపయోగపడుతుంది. ఇది గర్భిణులకు సకాలంలో సరైన వైద్య నిర్ణయాలు తీసుకునేందుకు సహాయపడుతూ తల్లి శిశువు భద్రతను మెరుగుపరుస్తుంది. అలాగే గర్భిణీలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రయాణ సమయం ఖర్చులు కూడా తగ్గుతాయి. ప్రత్యేకంగా పేద మరియు గిరిజన గర్భిణీలకు ఈ సేవలు ఎంతో మేలు చేస్తాయని ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య సేవల అధికారి డాక్టర్ రవి బాబు తెలిపారు.

# వెన్నెల నగర్ సమస్యలపై కార్పొరేషన్ ముందు ధర్నా





**కొత్తగూడెం, మార్చి 30 ( ప్రజాజ్యోతి ):** కొత్తగూడెం కార్పొరేషన్ తొలి సమావేశం సందర్భంగా వెన్నెల నగర్‌లో నెలకొన్న నీటి, కరెంటు సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థల లబ్ధిదారులతో కలిసి కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సేవ్ కొత్తగూడెం–సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ మాట్లాడుతూ స్థలాలు ఇచ్చి రెండేళ్లు గడిచినా ప్రాథమిక సదుపాయాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకవర్గం సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన మాత్రమే చేసిందని విమర్శించారు. అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేకపోయిందన్నారు. మూడునెలల క్రితం తవ్విన మూడు బోర్లకు ఇప్పటికీ విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయని తెలిపారు. కొత్త పాలకవర్గం వెన్నెల నగర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని అవసరమైతే ఎమ్మెల్యే ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ మేయర్ మూడ్ గణేష్‌కు సమర్పించి వెన్నెల నగర్‌ను ప్రత్యక్షంగా సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ మేయర్ స్పందిస్తూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నీటి, కరెంటు సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులపై అధికారులతో చర్చించి, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆదివాసీల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి...)

సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్యకార సొసైటీల అనుమతి కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు,జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్‌సిఓ గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏడీఎంహెచ్వో సైదులు, రాంబాబు, డిటిఆర్ఓఎఫ్ లక్ష్మీ నారాయణ, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగా వారపు సంత వేలం పాటలు

- మోరంపల్లిబంజర్ సంత వేలం పాట రసాభాస
- ఏప్రిల్ 2వ తేదీకి సంత వేలం వాయిదా
- సారపాక సంత వేలం ధర రూ.7.25 లక్షలు
- బూర్గంపహాడ్ సంత వేలం రూ.3లక్షలు





**బూర్గంపహాడ్, మార్చి 30ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామ పంచాయతీలో 2026–27 సంవత్సరానికి గాను వారాంతపు సంత, పశువుల సంతకు సంబంధించి సోమవారం నిర్వహించిన సంత వేలం పాట రసాభాసగా జరిగింది. తొలుత ఎంపీడీవో జమలారెడ్డి సంత వేలం పాటకు సంబంధించిన ప్రభుత్వ మద్దతు ధర రూ.34 లక్షలుగా నిర్ధారించి వేలంను నిర్వహించారు. వేలంపాట సమయంలో కొందరు వ్యాపారులు సంత నిర్వహించిన సమయంలో అధిక ధరలు వసూలు చేశారని అభ్యంతరం తెలిపారు. దీనికి అధికారులు వ్యాపారులకు సర్దిచెప్పి ఈసారి అలా జరగకుండా చూస్తామని చెప్పి తిరిగి వేలంపాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో ఏడుగురు పాటదారులు పాల్గొనగా మధ్యాహ్నం సమయానికి 33.81 లక్షలకు పాటదారుడు వేలం పాడగా అధికారులు మూడవసారి అని చెప్పి వెంటనే ప్రభుత్వ మద్దతు ధర రాలేదని మళ్లీ తిరిగి సాయంత్రం 3గంటలకు పాట కొనసాగుతుందని చెప్పి వేలంపాటను అర్ధాంతరంగా ముగించారు. తిరిగి వేలంపాటను నిర్వహించగా పాటదారులు ఆసక్తి చూపకపోవడంతో పాటు ప్రభుత్వ మద్దతు ధర రాకపోవడంతో చివరకు వేలంపాటను ఏప్రిల్ 2వ తేదీకి వాయిదా వేశారు. మొదటి నుంచి చివరి వరకు వేలంపాట రసాభాసగానే సాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు సర్పంచ్ బొర్రా సుభద్ర, ఉపసర్పంచ్ పొక్కుల రవి, సారపాక, మోరంపల్లిబంజర్, సోంపల్లి కార్యదర్శులు కంది మహేష్, భవానీ, వెంకటేష్, పాటదారులు బానోత్ రవీందర్, తేజావత్ విద్యాసాగర్, రాసా శ్రీను, కల్తీ స్వామి, భూక్యా రంజిత్ నాయక్, కణితి జొర్రా కృష్ణ, గుగులోత్ కిషనానాయక్ పాల్గొన్నారు.

**సారపాక సంత వేలం ధర రూ. 7.25 లక్షలు...**

మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ కిషోర్ నాయక్ అధ్యక్షతన వారాంతపు సంత వేలంపాటను సోమవారం అధికారులు నిర్వహించారు. ఈ సంత వేలంలో గత ఏడాది కంటే రికార్డు ధర పలికింది. గతంలో భూక్యా కృష్ణకుమార్ రూ.6.17 లక్షలకు సంత వేలం దక్కించుకోగా ఈ ఏడాది ధారావత్ మమత లక్ష అదనంగా రూ.7.25లక్షలకు సంత వేలంపాటను దక్కించుకున్నారు. సంత వేలంలో 8 మంది పాటదారుల నుంచి పోటీ పెరగడంతో ఈ ఆదాయం లభించిందని తెలిపారు. ప్రస్తుతం సంత స్థలాన్ని జాతీయ రహదారి పక్కనే వరుణ్ మోటర్స్ సమీపంలోకి మార్చడంతో ఇబ్బందులు తలెత్తవని సర్పంచ్ కిషోర్ అన్నారు. సంత వేలం పాటలో భాగంగా కూరగాయల సంతతో పాటు పశువుల సంత ఏర్పాటు చేయాలని ఈవో మహేష్ ప్రతిపాదించగా ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో త్వరలో పశువుల సంత ఏర్పాటుకు ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని పశువుల సంతను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ వేలంపాటలో ఈవో మహేష్, వేలం పాటదారులు వ్యాపారులు పాల్గొన్నారు.

**బూర్గంపహాడ్ సంత వేలం రూ. 3లక్షలు....**

మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లో వారాంతపు సంతకు సంబంధించి బూర్గంపహాడ్, పినపాక పట్టీనగర్ కార్యదర్శులు బర్ల ప్రభాకర్, విజయు సోమవారం వేలంపాట నిర్వహించారు. వారాంతపు సంత వేలంతో పాటు మూడు షాపులకు వేలం నిర్వహించారు. సంత వేలానికి సంబంధించి ఐదుగురు పాటదారులు పోటీపడగా జక్కం నాగేశ్వరరావు రూ. 3లక్షలకు దక్కించుకోగా గత ఏడాది జక్కం శ్రీనివాసరావు రూ.2.54 లక్షలకు సంతను దక్కించుకోగా ఈ ఏడాది రూ.44వేలు అదనపు ఆదాయం వచ్చింది. అయితే మూడు షాపులకు సంబంధించి ఎవరూ ఆసక్తి చూపకోవడంతో షాపుల వేలం ఏప్రిల్ 1వ తేదీకి వాయిదా వేశారు. ఈ సంత వేలం సర్పంచ్ మందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్నల సమక్షంలో నిర్వహించారు.

## పాల్వంచలో 8వ దశ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 30 ,ప్రజా జ్యోతి:**పాల్వంచలో 8వ దశ స్టేజ్ నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సేవ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి, అవకాశాల కోసం, అదేవిధంగా పాల్వంచ పట్టణ అభివృద్ధికి కెటిపిఎస్ 8దశ నిర్మాణం జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు, కావున ఎనిమిదవ కర్మాగారం నిర్మాణానికి ఈ బడ్జెట్ సమావేశాలలోనే వెంటనే నిధులు కేటాయించాలని, డిమాండ్ చేశారు, బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ, వ్యవసాయ శాఖ మంత్రులు శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు,జెన్కో సిఎండీ, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబ శివరావుల తో పాటు పలువురికి వారి పేసీలలో వినతి పత్రాలు అందజేశామని తెలిపారు, ఇప్పటికే పాల్వంచ కెటిపిఎస్ ఓ &యం కూల్చివేత ప్రభావంతో ఉపాది, ఉద్యోగ అవకాశాలు తగ్గటంతో పాటు పాల్వంచ అభివృద్ధి కుంటుపడ్డదని, కేటీపీఎస్ 8 వ దశ నిర్మాణాని కి కిన్నెరసాని, గోదావరి జలాలు,బొగ్గు, భూమి తదితర మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్నాయని ,కావున ఈ బడ్జెట్ సమావేశాలలోనే నిధులు కేటాయించి పాలవంచ, కొత్తగూడెం పరిసర ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు, ఇందుకు స్పందించిన కలెక్టర్ పంకిత్ ఎనిమిదో దశ నిర్మాణానికి సంబంధించిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో రామ్ ఎస్.కె జాన్ పాషా,రాంబాబు, రాంప్రసాదు,యాకూబు, ఎంనర్మదా, పి ధనలక్ష్మి, సిహెచ్ ఉష పాల్గొన్నారు.

## స్థాయికి మించి మాట్లాడితే సహించేది లేదు

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

**ఇల్లందు, మార్చి 30, ప్రజాజ్యోతి:** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన స్థాయికి మించి టిఆర్ఎస్ అగ్ర నాయకుల మెప్పుకోసం వారిని ప్రసన్నం చేసుకునేందుకు తండ్రి వయసు ఉన్న మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని తన పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ కిరణ్ మిత్ర, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యఓ లు హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అసెంబ్లీలో సభను తప్పుదోవ పట్టించాలని ఉద్దేశంతో వ్యక్తులపై వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలు చేయడం బిఆర్ఎస్ కు పరిపాటిగా మారిందన్నారు. పాడి కౌశిక్ రెడ్డి కడియం శ్రీహరి పై చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ప్రజాసేవకే అంకితమై ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తున్న మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పై కేటీఆర్, హరీష్ రావులు చేసిన ఆరోపణలు సరి కాదని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులను రాజకీయపరంగా ఎదుర్కోవాలే తప్ప కుటుంబ సభ్యులను ప్రజాక్షేత్రంలోకి తీసుకువచ్చి ప్రజల మెప్పు పొందాలన్న ఆలోచన నీచమైందన్నారు. ప్రజలు గెలిపించింది ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తప్ప చట్టసభల్లో వ్యక్తిగత కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడం కాదని, చిత్తశుద్ధి ఉంటే ప్రజా సమస్యలపై చట్టసభలు చర్చించాలని హితవు పలికారు. అసెంబ్లీలో మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు ఇలాంటి విషయాలను నేర్పుతారా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, కౌన్సిలర్ గొపగాని రాజు గౌడ్, నాయకులు సుదర్శన్ కోరి, రేఖ రవిశంకర్, మేకల శ్యామ్ పాల్గొన్నారు.



## సోములగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం

- అభివృద్ధి అంశాలు, ఖాతాలపై సమీక్ష



**పాల్వంచ, మార్చి 30, ప్రజాజ్యోతి:**పాల్వంచ మండలం, సోములగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు, రహదారుల మరమ్మతులు వంటి సమస్యలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.అలాగే గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని పాలకవర్గ సభ్యులు సంకల్పించారు.ఇక గ్రామపంచాయతీ ఖాతాలపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆదాయం, వ్యయాల వివరాలను సభ్యులకు వెల్లడించి, ఆర్థిక వ్యవహారాలపై చర్చించారు. గ్రామాభివృద్ధి పనులకు నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఖాతాల నిర్వహణను మరింత క్రమబద్ధంగా కొనసాగించాలని నిర్ణయించారు.

## టీ జీ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్స్ క్రీడా పోటీలు ప్రారంభం





**పాల్వంచ, మార్చి 30, ప్రజాజ్యోతి:** టీ జీ జెన్కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ ప్రాజెక్ట్స్ ఫుట్ బాల్, కల్చరల్ మరియు షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను చీఫ్ ఇంజనీర్లు మేక ప్రభాకర్ రావు, జై సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు స్పోర్ట్స్‌మన్ స్పిరిట్ తో ఆడాలని సూచించారు.ఈ పోటీలలో కేటీపీఎస్ 5, 6 దశలు, 7వ దశ, బీటీపీఎస్, కేటీపీపీ, పులిచింతల, సింగూర్ మరియు విద్యుత్ సౌధ నుండి వచ్చిన జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమాన్ని ఎస్సీ సివిల్ మోక్షవేర్ రామారావు పర్యవేక్షించగా, డిప్యూటీ స్థాయిలో క్రీడల నిర్వహణ జరిగింది.డీఏవీ స్కూల్ బాలుర కల్చరల్ బ్యాండ్ వాయిద్యాలతో ఆకట్టుకుంది. స్పోర్ట్స్ సెక్రటరీలుగా వీరస్వామి, మహేష్ వ్యవహరించగా, రిఫరీలుగా జమీల్, అరుణ్, బాబి, వెంకటేశ్వర్లు, త్రియం పాల్గొన్నారు.

## వైన్స్ వ్యాపార భాగస్వామిపై ఫిర్యాదు

- లెక్కలు చెప్పట్లేదు అంటూ బాధితులు ఆవేదన



**ఇల్లందు మార్చి 30, ప్రజాజ్యోతి:** మద్యం వ్యాపారంలో మమ్ములను భాగస్వాములుగా చేసుకొని ప్రభుత్వం నిర్వహించిన టెండర్లు దుకాణాలు దక్కించుకొని వ్యాపారం కొనసాగిస్తున్న మా ప్రధాన భాగస్వామి కొండపల్లి గణేష్ మా వ్యాపారానికి సంబంధించిన లావాదేవీల లెక్కలు చెప్పమంటే చెప్పకుండా మమ్మల్ని బెదిరిస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సదరు భాగస్వామిపై ఇతర మద్యం భాగస్వాములు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం పాత బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వారికి వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 14 మంది రూ. 68 లక్షలకు పైగా మద్యం దుకాణాల్లో పెట్టుబడులు పెట్టామని, పెట్టుబడులు పెట్టే సమయంలో ప్రధాన భాగస్వామి అయిన గణేష్ ఒక రూపాయి పెట్టుబడి పెడితే దానికి రెండింతలు ఇస్తానని చెప్పారన్నారు. లక్కీ డ్రా ద్వారా మాకు నాలుగు దుకాణాలు వచ్చాయని వీటి ప్రారంభోత్సవాలకు సైతం తాము వచ్చామని అయితే అప్పటినుండి ఇప్పటివరకు వైన్స్ దుకాణాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల విషయాలను వెల్లడించకుండా దాటవేస్తున్నాడని వాపోయారు. ఈ విషయమై గత కొన్ని రోజులుగా ఆయనకు మాకు మధ్య వాగ్వాదం కొనసాగుతుందని ఈ క్రమంలో లెక్కలు చెప్పకుండా బెదిరింపులకు దిగడంతో పాటు మీ దిక్కున చోట చెప్పుకోమని వరకు వచ్చారని ఆరోపించారు. చేసేదేం లేక స్థానిక ఎమ్మెల్యే తమ్ముడు కోరం సురేందర్ ను కలిసి మా గోడును చెప్పుకోగా సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారన్నారు. ఇది ఇలా ఉండగా మద్యం దుకాణాలన్నింటికీ తాము స్వయంగా తాళాలు వేసామని పేర్కొన్నారు. తమకు వైన్స్ షాపులకు సంబంధించి లెక్కలు చెప్పకపోవడం ఏమిటని ప్రశ్నించారు.

## జుమ్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సానిటరీ ప్యాడ్స్ పంపిణీ



**టేకులపల్లి, మార్చి 30,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల బేతంపూడి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న 30 మంది బాలికలకు జుమ్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జుమ్మి ఫౌండేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కమల మాట్లాడుతూ బాలికల ఆరోగ్యం,పరిశుభ్రతే లక్ష్యంగా జుమ్మి ఫౌండేషన్ ముందుకు సాగుతోంది అని ఆమె తెలిపారు. బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత (పర్సనల్ హైజీన్),మెన్స్ట్రువల్ హైజీన్ గురించి అవగాహన కల్పిస్తూ శానిటరీ ప్యాడ్స్ వినియోగం ప్రాముఖ్యతను ఆమె వివరించారు.బాలికలునెలసరి సమయంలో ఇబ్బందులు పడద్దని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అని కమల తెలిపారు.ఈ కార్యక్రమంలో జుమ్మి టెక్నాలజీస్ ఎండీ శ్యాంలాల్,బేతపూడి గ్రామ సర్పంచ్ ఊకే సునీత,ప్రధానోపాధ్యాయులు తారసింగ్,సిబ్బంది,గౌస్య, పావని తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

**దమ్మపేట, మార్చి 30(ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామానికి చెందిన గద్దల నాగమణి ఫిర్యాదు మేరకు ఆమె భర్త గద్దల నాగబాబు (39) సోమవారం ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో కాలకృత్యాల నిమిత్తం గ్రామ శివారుకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా దుర్ఘటనకు గురయ్యాడు.అశ్వరావుపేట వైపు నుండి సత్తుపల్లి వైపు వెళ్తున్న TG28B1422 నంబర్ గల మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో నాగబాబును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగబాబు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది.ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న దమ్మపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# బడ్జెట్లో బిసిలకు తీవ్ర నష్టం

- బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతా రావు



**చర్ల, మార్చ్30(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో బిసిలకు తీవ్ర నష్టం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు నాయిబ్రహ్మన నాయకుడు గోరింట్ల వెంకటేశ్వ రావు మైనార్టీ నాయకులు ఎస్ డి అజీజ్ ఎస్ కె సాదిక్ రజక సంఘం నాయకుడు సంతపూరి సతీష్ యాదవ సంఘం నాయకుడు గొలుసుల నర సింహరావు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెసు ప్రభుత్వాం రెండు సంవత్సరాల బిసిలకు బడ్జెట్ లో 21 వేల 600 కోట్లు కేటాయించింది కాని బిసిలకు ఖర్చు పెట్టింది 5 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిన బడ్జెట్ 100 శాతం చేయడం లేదు అని బిసిలకు ఖర్చు పెట్టడం లేదు అని మిగిలి బడ్జెట్ ఎటుపోతుంది అని అన్నారు .బడ్జెట్ అంటే అంకెల గారడి కాదు ప్రజల ఆశయాలకు అద్దం పట్టే రాజకీయ పత్రం అని కానీ ప్రభుత్వం గారడి చేస్తు రాష్ట్రంలో 56 శాతం ఉన్న బిసిల అమాయకత్వాని ఆసరాగా తీసుకుని మోసం చేస్తున్నారు అని అన్నారు .52 శాతం రిజర్వేషన్లు కలిపిస్తామని అమలు కాదని తెలిసి కూడా హడావుడిగా జిఓ తెచ్చి ఇప్పుడు కోర్టు తీర్పు ప్రకారం కుదరదు అని రాష్ట్రంలో బిసిల జీవితాలతో ఆడుకొంటుంది అని రాష్ట్రంలో 50 లక్షల మంది బిసిలకు భూములు లేవు అని వారికి రైతు బంధు కూడా లేదు అని బిసి స్వయం ఉపాధి కి నిధులు విడుదల చేయాలి అని అన్నారు.కార్పొరేషన్లకు నిధులు విడుదల చేసి కేటాయించిన నిధులు 100 శాతం విడుదల చేయాలి అని అన్నారు .కెసిఆర్ పరిపాలన లో బిసిలకు బిసి బంధు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అని యాదవులకు గొర్రెలు పంపిణీ పథకం రజకులకు జాలర్లకు నాయిబ్రహ్మనలకు అనేక పథకాలు ఏర్పాడు చేసి బిసిలను ఆదుకున్నాడు అని ఈ ప్రభుత్వంలో బిసిలకు ఎటువంటి న్యాయం జరగటం లేదు అని ఫీజు రీయింబర్స్మెంట్ లో కూడా బిసిలకు నష్టం జరుగుతుంది అని వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయవలసి ఉంది అని అన్నారు . పేద బిసిలకు ఉన్న ఒక్క అవకాశం పోతే ఇంజనీరింగ్ డాక్టర్ చదివే అవకాశం పోతుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేయడం లేదు అని ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నారు అని అన్నారు పేద ప్రజల ఇళ్లు పడగొట్టడం హామీలు అమలు చేయకపోవడం ప్రశ్నించె వారి గొంతు నొక్కేయడం అసెంబ్లీ సమావేశాలలో ప్రజల సమస్యలపై ప్రశ్నించినందుకు రెండు రోజులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను సస్పెండ్ చేశారు అని ఇది ప్రజాపాలన అంటారా అని ఇప్పటికైనా ప్రభుత్వం బిసిలకు న్యాయం చేయాలని లేనియెడల బిసిల తడాకా చూపిస్తామని తెలియజేసారు.

## కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సిఐటియూ ధర్నా

- మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10,000/ వేతనం ఇవ్వాలి




**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 30, ప్రజా జ్యోతి:** మధ్యాహ్న భోజనం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ 10 వేలురూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐటియు నాయకురాలు, మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా అధ్యక్షులు జి పద్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఇప్పటికీ మూడుసార్లు బడ్జెట్ సమావేసాలు జరిగాయని మధ్యాహ్నం భోజన కార్మికుల ఏ ఒక్క సమస్యను పరిష్కారం చేయకపోవడం విచారకరమన్నారు, ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తాము అధికారంలో ఉంటే పదివేల రూపాయల వేతనాన్ని మధ్యాహ్న భోజన కార్మికులకు ఇస్తానని ,అతి తక్కువ వేతనాలు ఇచ్చి వాళ్ళ శ్రమ దోచుకుంటున్నారన్నారు, అన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినటువంటి రేవంత్ రెడ్డి నేడు అధికారంలో వచ్చి ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కారం చేయకపోగా పని భారం పెంచారని బ్రేక్ పాస్టు రాగి జావా రోజుకో రకమైన టిఫిన్ పెట్టాలని ప్రభుత్వం ప్రకటన చేస్తున్నారని ఆ శ్రమ చేసే కార్మికులకు ఆ వండి పెట్టే కార్మికులకు ఎందుకు జీతాలు పెంచట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు, పిల్లలకు అందించే పోషకాహారానికి మేము వ్యతిరేకం కాదని అన్నారు గ్యాస్ సిలిండర్లు ఇవ్వకుండా వంట ఎలా చేయాలని అన్నారు . గ్యాస్ సిలిండర్లు ప్రతి స్కూలుకు సప్లై చేయాలని నెలల తరబడి బిల్లులు జీతాలు పెండింగ్లో పెడుతూ అప్పులపాలు చేస్తున్నా రని అన్నారు, మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.10,000/-లు చెల్లించాలి. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ కేటాయించాలనీ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న గుడ్ల బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలి. పెరిగిన ధరలకనుగుణంగా పిల్లలికిచ్చే మెనూ చార్జీలు పెంచాలనీ, ప్రతి స్కూల్కు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలి. అవసరమైన గ్యాస్ ను ఉచితంగా సరఫరా చెయ్యాలి. గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని, మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయ పాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదన్నారు ,ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికుల జిల్లా అధ్యక్షులు సుల్తానా, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సత్య ,కోశాధికారి వెంకట్ నర్సమ్మ, ఇశ్వరమ్మ ,నిరోషా, సమ్మక్క ,సీత, క్రాంతి, నాగలక్ష్మి, సీతమ్మ ,చిన్నక్క, సుజాత ,మంగి, సుచిత్ర తదితరులు పాల్గొన్నారు

## క్షణికావేశంలో పురుగుమందు సేవించి వ్యక్తి మృతి

- – కేసు నమోదు

**దమ్మపేట, మార్చి 30(ప్రజాజ్యోతి ):** దమ్మపేట గ్రామానికి చెందిన పసుమర్తి సుభద్ర ఫిర్యాదు మేరకు ఆమె భర్త పసుమర్తి వీర వెంకటేశ్వరరావు ఈ నెల 3వ తేదీన ఇంట్లో వ్యవసాయ పనుల విషయంలో భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదంలో క్షణికావేశానికి లోనై పురుగుమందు సేవించినట్లు తెలిసింది.అనంతరం ఆయనను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని సింధు హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించారు. అయితే చికిత్స పొందుతూ ఈ నెల 29వ తేదీ రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు దమ్మపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఎం.ఐ చాంప్స్ ఒలింపియాడ్‌లో శ్రీవిద్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ





**పాల్వంచ, మార్చి 30, ప్రజాజ్యోతి:** పాల్వంచ శ్రీనగర్ కాలనీలోని శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభను ప్రదర్శించేలా పాఠశాల నిరంతరం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఒలింపియాడ్ పరీక్షల నిర్వహణ కూడా కొన సాగుతోంది. ఎం. ఐ – చాంప్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో శ్రీవిద్య స్కూల్ పాల్వంచ బ్రాంచ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఆల్ ఇండియా స్థాయిలో మొదటి, రెండవ స్థానాలతో పాటు మొత్తం 30 మంది విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించారు.8వ తరగతి (స్టార్) విద్యార్థి గుగులోత్ జశ్వంత్ ఆల్ ఇండియా మొదటి ర్యాంకు సాధించి టాబ్లెట్‌ను బహుమతిగా అందుకోగా, 7వ తరగతి (స్టార్) విద్యార్థి రాపోలు ప్రజ్యేశ్ రెండవ ర్యాంకుతో బోట్ స్పీకర్స్‌ను గెలుచుకున్నాడు.ఈ బహుమతులను పాఠశాల ప్రిన్సిపాల్ డా. వి. స్వప్న చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. శ్రీవిద్య స్కూల్స్ సీఈఓ ఎం. చైతన్య కృష్ణ జీఎం వై. నరేష్ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులను అభినందించారు.

# గంజాయి కేసులో నిందితునిపై పీడియాక్ట్ కేసు నమోదు



**బూర్గంపాడు మార్చ్ 30 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామానికి చెందిన షేక్ మున్వర్ గతంలో పలుమార్లు గంజాయి అక్రమ రవాణా చేస్తు బూర్గంపహాడ్, లక్ష్మీదేవి పల్లి, ఏడుల్ల బయ్యారం,దుండిగల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిన కారణంగా ఎస్పి రోహిత్ రాజ్ పర్యవేక్షణలో ఆధారాలను పరిశీలించి పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ సూచనలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ కే సతీష్ ప్రతిపాదించగా సిఐడి అడిషనల్ డీజీపీ చారు సిన్హా ఫిబ్రవరి 16న నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం ఫిబ్రవరి 18 న నిందితుడు షేక్ మున్వర్ కు డిటెన్షన్ ఆర్డర్ ప్రతులను అందజేసి చర్లపల్లి సెంట్రల్ జైలుకు తప్పించడం జరిగింది. కాగా మార్చి 15న అడ్వైజ్ రిపోర్టు షేక్ మున్వర్ పై వచ్చిన నిర్బంధ ఉత్తర్వులను విచారణ జరిపి భౌతిక సాంకేతిక ఆధారాలను పరిశీలించి పిడి యాక్టును సమర్థిస్తూ సంవత్సరకాలం చర్లపల్లి సెంట్రల్ జైల్లో నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ సతీష్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపే గంజాయి వంటి మాదిగ ద్రవ్యాలను సేవించిన రవాణా చేయడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఉన్నతాధికారుల ఆదేశాలతో పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## విఘ్నేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.3.30 లక్షలు



**కొత్తగూడెం, మార్చి 30 ( ప్రజాజ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను సోమవారం లెక్కించారు. ఈ సందర్భంగా హుండీ ద్వారా మొత్తం రూ.3,30,232 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. భక్తులు స్వామివారికి, అమ్మవారికి సమర్పించిన మొక్కులు,నగదు కానుకలను లెక్కించగా ఈ మొత్తం నమోదైంది. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజినికుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి. భేల్ సింగ్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, సిబ్బంది, గణేష్ సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ ఒకటిన బ్లాక్ డే ను నిర్వహించాలి

- **కార్మిక సంఘాల జేఏసీ పిలుపు.**



**టేకులపల్లి, మార్చి 30,ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను అమలు చేయము అని తీర్మానం చేయాలని కోరుతూ కార్మిక సంఘాల రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా ఏప్రిల్ 1న బ్లాక్ డే ను నిర్వహించాలని టేకులపల్లి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం టేకులపల్లిలో జెఎసి నాయకులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడు దారులకు కార్పోరేటర్లకు అనుకూలంగా 4 కోడలుగా కేంద్ర ప్రభుత్వం తీసుకురావ డం దేశ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు చేసే చర్య అని వారు ఆరోపించారు.4 కోడ్లలను రద్దు చేయడానికి నిరసనగా ఏప్రిల్ 1వ తేదిన టేకులపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాకు సింగరేణి, గ్రామపంచాయతీ హమాలి, భవన నిర్మాణం,ఆశ, అంగన్వాడి తదితర సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జె ఎసి నాయకులు డి.ప్రసాద్ ఐఎఫ్టియు,ఏఐటియు సి గుగులోత్ రామచందర్ , సిఐటియు ఈసం నరసింహా రావు,తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( ఐఎఫ్టియు )టేకులపల్లి మండల అధ్యక్షులు మూడు బిచ్చు,భవన నిర్మాణ కార్మిక సంఘం ( ఐఎఫ్టియు ) టేకులపల్లి మండల ఉపాధ్యక్షులు దేగటి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల ధర్నా కేసు రద్దు

- **అఖిలపక్ష నాయకులకు ఊరట**



**ములకలపల్లి, మార్చి 30, ప్రజాజ్యోతి:** పోడు భూముల పరిరక్షణ కోసం 2021లో తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాకు స ంబ ంధించిన కేసును సోమవారం కొత్తగూడెం కోర్టు కొట్టివేసినట్లు అఖిలపక్ష నాయకులు తెలిపారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గిరిజనులతో కలిసి ర్యాలీ, ధర్నా నిర్వహించిన నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం అఖిలపక్షం నాయకులు పోతినేని సుదర్శన్, కేచ్చల రంగారెడ్డి, సాబీర్ పాషా, నరాటి ప్రసాద్, చిట్టిబాబు, భద్రం, ముద్దా బిక్షం, నూపా భాస్కర్, సున్నం నాగమణి, ముదిగొండ రాంబాబు, పెటేటి నరసింహారావు, కిషోర్, లక్ష్మణ్, కొప్పుల రాంబాబు, సరోజిని, పద్మ తదితరులు సహా మొత్తం 21 మందిపై కేసులు నమోదు చేసింది. అప్పటి నుంచి నాయకులు నిరంతరం కోర్టుకు హాజరవుతూ వచ్చారు. అఖిలపక్ష నాయకుల తరఫున న్యాయవాదులు దుర్గారావు, సునీల్, మహేష్ తమ వాదనలు వినిపించగా, సోమవారం కోర్టు ఈ కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

## సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించాలి

- **జీఎం కార్యాలయం ముందు టీబీజీకేఎస్ ధర్నా**



**కొత్తగూడెం, మార్చి 30 ( ప్రకజాజ్యోతి )** సింగరేణి కాలరీస్ కంపెనీలో మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ మాట్లా డుతూ జూలై నవంబర్ నెలల్లో అర్హత కలిగినప్పటికీ అన్ఫిట్ చేయని కార్మికులకు మళ్లీ మెడికల్ బోర్డు నిర్వహించాలని కోరారు. విజిలెన్స్‌లో ఉన్న మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎన్నికల సమయంలో కార్మిక సంఘాలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఏడాదిగా మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న రెండు వేల మందికి పైగా కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా వీకే కోల్ మైన్‌లో సింగరేణి ఉద్యోగులతోనే బొగ్గు తవ్వాలని ఖాళీలను పారదర్శకంగా భర్తీ చేయాలని కోరారు. అనంతరం సమస్యలపై వినతిపత్రాన్ని జీఎంకు అందజేశారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు రూ.22,750 వేతనం ఇవ్వాలి

- **రక్షణ సౌకర్యాలు కల్పించాలి: సీఐటీయూ డిమాండ్**



**కొత్తగూడెం, మార్చి 30 ( ప్రజాజ్యోతి )** మున్సిపల్ కార్మికులకు కనీసం రూ.22,750 వేతనం చెల్లించాలని, రక్షణ చర్యలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కమిషనర్ సుజాత, మేయర్ మూడు గణేష్కు సీఐటీయూ నాయకులు వినతి పత్రం అందజేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా మారిన తర్వాత కూడా కార్మికులకు పాత రూ.14,500 వేతనాలే కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉత్తర్వులు ఉన్నప్పటికీ అమలు చేయకపోవడం సరికాదన్నారు. పారిశుద్ధ్య కార్మికులు రోజూ ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్నారని, వారికి మాస్కులు, గ్లౌజులు, బూట్లు, యూనిఫారాలు వంటి రక్షణ సామగ్రి కూడా అందించడం లేదని విమర్శించారు. కార్మికుల ఆరోగ్యం, భద్రతపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కార్పొరేషన్ సమావేశంలో తీర్మానం చేసి ప్రతి కార్మికుడికి రూ.22,750 వేతనం అమలు చేయాలని కోరారు. అలాగే కార్మికుల సంఖ్య పెంచి, అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. కార్మికులు మరణించిన సందర్భంలో రూ.20,000 తక్షణ సహాయం అందించాలని, ప్రభుత్వం నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

- **మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు**
- **తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు**



**భద్రాచలం టౌన్ మార్చ్ 30 ప్రజా జ్యోతి** జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినదని తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాడు తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్, రెవిన్యూ శాఖ మరియు నోటి పుస్తకముల యజమానులకు సంబందించిన అర్జీలు (03) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా సమస్యలు పరిస్కారం కొరకు ఆయా శాఖలకు పంపించడం జరిగిందని, రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయడం జరిగిందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలు పరిస్కారం దిశగా విచారణ జరిపి దరఖాస్తుదారినికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. నోటి పుస్తకముల యజమానులు పంపిన అర్జీని డీఈవో భద్రాద్రి కొత్తగూడెం నకు చర్యలు చేపట్టడానికి పంపించడం జరిగిందని ఆయన అన్నారు. ఇకనుండి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖలలో ఏవైనా సమస్యలు ఉంటే మధ్య దళారులను ఎవరిని నమ్మకుండా నేరుగా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని, మండల స్థాయి అధికారులు ప్రజావాణి యందు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్, విద్యుత్ శాఖ మరియు ఐకెపి, వైద్య శాఖ, ఎంపీడీవో కార్యాలయంనకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సభ్యత్వ నమోదు చేసిన టేకులపల్లి తాసిల్దార్




**టేకులపల్లి,మార్చి 30, ప్రజాజ్యోతి:** ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పురస్కరించుకొని గడపగడపకు గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి తాసిల్దార్ ఎల్.వీరభద్రం చే సోమవారం గ్రంథాలయ సభ్యత్వమును గ్రంథ పాలకుడు ఆర్ నాగన్న చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో వీరభద్రం మాట్లాడుతూ గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు, యువతకు కావాల్సిన పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయని తప్పకుండా గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరినారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రత్తయ్య, ఆర్ఐ సౌమ్య,గ్రంథ పాలకుడు ఆర్.నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక 2025_26 దరఖాస్తు నమోదు గడువు పెంపు

- జిల్లా కలెక్టర్ అంకిత్




**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 30 ,ప్రజా జ్యోతి:** జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లి., భద్రాద్రి కొత్తగూడెం ద్వార అమలు చేస్తున్న యస్సీ కార్యచరణ ప్రణాళిక 2025-26 పథకాల నమోదుకు దరఖాస్తు గడువును ఏప్రిల్ 8 వ తేది వరకు పొడగించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు అనుసందానం తో రవాణా విభాగానికి సంబంధించి ఈ వి ద్విచక్ర వాహనాలు, త్రిచక్రాల గూడ్స్ పాసెంజర్ వాహనాలు, పశుసంవర్ధక రంగంలో పాడి పశువులు, సోలార్ పంప్ సెట్ వంటి పథకాలకు అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హులైన ఆసక్తి కల అభ్యర్ధులు టి జి ఓ బి ఎం ఎం ఎస్ ఆన్లైన్ పోర్టల్ https://tgobmms.cgg.gov.in ద్వారా దరఖాస్తు నమోదు చేసుకొని దరఖాస్తు ఫారమ్ ను డౌన్లోడ్ చేసుకొని హార్డ్ కాపీని , అవసరమైన పత్రాలను జత పరచి గ్రామీణ ప్రాంతాల వారు ఎంపీడీవో కార్యాలయం లో (లేదా) పట్టణ ప్రాంతాల వారు మున్సిపల్ కార్యాలయం లో అందజేయాలని తెలిపారు, పూర్తి వివరాలకు 9849905990 ను సంప్రదించాలని తెలిపారు.

# ప్రతి రైతు ఆనందంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

- ఆయిల్ ఫామ్ పంటతో రైతుకు ఆర్థిక భరోసా కలుగుతుంది
- పంటసాగులో ప్రభుత్వం అండగా ఉంటుంది
- ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు సాగుతో మరిన్ని లాభాలు.... ఆయిల్ ఫేడ్
- చైర్మన్ జంగా రాఘవ రెడ్డి





**అశ్వారావుపేట, మార్చి 30, ప్రజా జ్యోతి :** ప్రతి రైతు ఆర్థికంగా నిలబడేందుకు పామాయిల్ పంటను సాగు చేయాలని,తద్వారా మంచి లాభాలను గడిస్తూ ఆనందకరమైన జీవితం గడపాలని, అందుకు రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయిల్ ఫేడ్ జంగా రాఘవరెడ్డి అన్నారు. సోమవారం కొడంగల్ నియోజకవర్గం రైతులు ఆయిల్ ఫామ్ సాగు లో మెలకువలు సాగు విధానాలు పట్ల నిర్వహణ దిగుబడులు తదితర విషయాలపై అశ్వారావుపేట ప్రాంతంలోని తోటలకు అధ్యయన యాత్రకు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అవసరమైన పూర్తి సహకారం అందిస్తామన్నారు. రాష్ట్రంలో 31 జిల్లాలలో 15 లక్షలకు పైగా ఎకరాల్లో పామాయిల్ పంటకు భూములు అనుకూలంగా ఉన్నాయని ఆయిల్ ఫామ్ సాగుచేసేలా ప్రణాళికలు రూపొందించుకుందామన్నారు. ఆయిల్ ఫామ్ లో కోకో, జాజి, పక్క వంటి అంతర పంటలు సాగు చేస్తూ అదనపు లాభాలు పొందచ్చని, దీనిపై ప్రతి రైతు అవగాహన పెంచుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం లో సీఎం రేవంత్ రెడ్డి పాలన ప్రారంభమైనప్పటి రైతు పక్షపాతిగా పాలన సాగుతుందన్నారు. కొందరు రైతులు సేంద్రియ పద్ధతుల్లో ఆయిల్ ఫామ్ ను సాగు చేస్తున్నారని ఆ పంటలను కూడా ఇతర రైతులు పరిశీలించాలన్నారు. ఆయిల్ ఫామ్ టన్నుకు రూ.25వేలు మద్దతు ధర కావాలని కేంద్రంపై ఒత్తిడి తేస్తున్నామన్నారు. ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన పెంచుకుంటూ ప్రతి రైతు అధికలాభాలను పొందుదామన్నారు. ఈ కార్యక్రమంలో కాడ చైర్మన్ వెంకట్ రెడ్డి ఆయిల్ ఫేడ్ ఓఎస్ డి ఏ.కిరణ్ కుమార్, ఓ పి డి మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, జిల్లా మేనేజర్ శంకర్, కొడంగల్, నారాయణపేట ప్రాంత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సిరిని దోచుకుంటున్న కేంద్ర, రాష్ట్ర పాలకులు

- సింగరేణి హెడ్డాఫీస్ ముట్టడి ఉద్రిక్తత
- రూ.50వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలి
- ఏసీబీ విచారణ సాకుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం సరైంది కాదు
- డిమాండ్లు నెరవేర్చక పోతే సమ్మె సైరన్ మోగిస్తాం
- సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ





**కొత్తగూడెం సింగరేణి, మార్చి 30 – ప్రజాజ్యోతి :** సింగరేణి పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిస్కారం కోరుతూ వర్కర్స్ యూనియన్ చేపట్టిన సింగరేణి హెడ్డాఫీస్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. కోల్ బెల్ట్ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన వేలాది మంది కార్మికులు, యూనియన్ కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు, హెడ్డాఫీసు చేరుకొని ప్రధాన ద్వారం ఎదుట బైటాయించి ధర్నా చేశారు. పొర్లు దండాలతో విన్నూత రీతీలో నిరసన వ్యక్తం చేశారు. మూడు గంటలపాటు ధర్నా చేపట్టడంతో పోలీసులు అడ్డుకోవడంతో నేతలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకోవడంతో హెడ్డాఫీసు ఏరియా ఉద్రిక్తంగా మారింది. సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె నారాయణ, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాతోపాటు యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ తదితరులను పోలీసులు నిర్బంధించి 1 టౌన్ పోలీస్ స్టేషన్'కు తరలించారు. అరెస్టులకు ముందు కార్మికులనుద్దేశించి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ మాట్లాడారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రూ. 50 వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలనీ, ఆ నిధులను ఎప్పుడు విడుదల చేస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త గనుల ప్రారంభంపై యాజమాన్యం చూపుతున్న నిర్లక్ష్యం సంస్థ మనుగడకే ముప్పు అని, ఏసీబీ విచారణ సాకుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడటమేనని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి సిరిని దోచుకుంటున్నాయని ధ్వజమెత్తారు. కార్మికుల కష్టంతో మనగడ సాగిస్తున్న సింగరేణి సంస్థ కార్మికులను నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తుందని, ఇందులో మితిమీరిన రాజకీయ జోక్యమే కారణం అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుంటే రాబోయే రోజుల్లో మరిన్ని గట్టి పోరాటాలు నిర్వహిస్తామని, అవసరమైతే సింగరేణి కార్యాలయాలను స్వాధీనం చేసుకొని తమ సత్తా చాటుతామని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ...కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, సొంత ఇంటి పథకం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్లర్క్ పోస్టులకు కోర్టు కేసులతో సంబంధం లేకుండా పరీక్షలు జరపాలని, 350 మంది డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సహజ మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. సింగరేణి ఏరియాలో కాంగ్రెస్కు ఓట్లు పడ్డాయి అంటే అది కేవలం సింగరేణి కార్మికుల వల్లే అనీ, కోరి తెచ్చుకున్న ప్రభుత్వం కార్మికుల నెత్తిన చెయ్యి పెడుతుందని మండిపడ్డారు. సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మెడికల్ బోర్డు వల్ల సింగరేణికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుందని ప్రకటించటం దుర్మార్గమని, కార్మిక సంక్షేమం కోసం ఆలోచన చేయాల్సిన పాలకులు లేనిపోని మాటలతో కార్మికులను మనస్థాపానికి గురి చేయటం మంచిది కాదని హితవు పలికారు. కొత్త గనులు ఏర్పాటు చేసే క్రమంలో ప్రైవేటు పెత్తనానికి స్వస్తి చెప్పి సింగరేణి కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తిని చేయాలని, పాత పద్ధతిలోనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కార్మికుల గొంతుకగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ డిమాండ్లు నెరవేర్చకుంటే సింగరేణి వ్యాప్తంగా సమ్మె సైరన్ మోగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, నాయకులు మిర్యాల రంగయ్య, కె సారయ్య, వీరభద్రం, వైవి రావు, ముస్కె సమ్మయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి, ఎస్ వి రమణ మూర్తి, వి మల్లికార్జున్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ బడ్జెట్‌కు ఆమోదం

- రూ.15,960.88 లక్షల ఖర్చుతో బడ్జెట్
- 2026-27కు రూ.14,071.49 లక్షల ఆదాయం అంచనా




**కొత్తగూడెం, మార్చి 30 (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం మున్సిపల్ నగరపాలక సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌కు ఆమోదం లభించింది. మేయర్ మూడ్ గణేష్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బడ్జెట్‌ను కార్పొరేటర్లు ఆమోదించారు. తెలంగాణ పురపాలక సంఘాల చట్టం–2019 ప్రకారం జీతాలు, పారిశుధ్య నిర్వహణ, కరెంటు బిల్లులు, రుణ వాయిదాలు వంటి అవసరాలకు నిధులు కేటాయించారు. అదేవిధంగా హరితహారం కార్యక్రమాలకు 10 శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. 2026-27 సంవత్సరానికి రూ.14,071.49 లక్షల ఆదాయం, రూ.15,960.88 లక్షల ఖర్చుతో బడ్జెట్ రూపొందించారు. అలాగే రూ.68.41 లక్షల సర్ప్లస్ బడ్జెట్‌గా చూపించారు. పార్కులు, వైకుంఠధామాలు, ప్రజా మరుగుదొడ్లు, డంపింగ్ యార్డులు, వివిధ వార్డుల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఉపమేయర్, కార్పొరేటర్లు, మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, ఇతర అధికారులు పాల్గొన్నారు.



నగరపాలక సంస్థ, కొత్తగూడెం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

ప్రెస్ నోట్

| Sl. No. | Particulars | Income (Rs.in Lakhs) | Expenditure (Rs.in Lakhs) |
|---|---|---|---|
| 1 | Actual F.Y. 2024-25 | 8400.08 | 6615.47 |
| 2 | Budget Estimates F.Y. 2025-26 | 6717.29 | 8616.02 |
| 3 | Actual up to 31.01.2026 | 2586.03 | 3448.73 |
| 4 | Revised Budget Estimates F.Y. 2025-26 | 4067.64 | 4999.03 |
| 5 | Budget Estimates F.Y. 2026-27 | 14071.49 | 15960.88 |
| | Surplus budget estimate F.Y. 2026-27 – Rs. 68.41 Lakhs | | |

నగరపాలక సంస్థ, కొత్తగూడెం.

# ప్రతి నెల రెండు మెడికల్ బోర్డులను నిరంతరాయంగా నిర్వహించాలి







**ఇల్లందు, మార్చి 30, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థలో ప్రతి నెల రెండు మెడికల్ బోర్డులను నిరంతరాయంగా నిర్వహించాలని టిబిజికెఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాఫర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. టిబిజికెఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పిలుపు మేరకు ఇల్లందు ఏరియా జియం కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన అనంతరం జియంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తున్న బొగ్గు గని కార్మికులు అనారోగ్యంతో బాధపడుతూ డ్యూటీలు చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్యూటీలకు హాజరు కాకపోవడం వల్ల జీతం రాక అప్పుల పాలవుతూ కుటుంబాన్ని పోషించలేకపోతున్నారన్నారు . దేశంలోని ఇతర పరిశ్రమలకు భిన్నంగా బొగ్గు గని కార్మికులు పనిచేస్తున్నారని, పని స్థలాలు కాలుష్యంతో ప్రమాదాలతో నిండి ఉంటాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని గతంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగులకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వారసత్వ ఉద్యోగాలను కల్పించారని గుర్తు చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వాలు కుట్రపూరితంగా వారసత్వ ఉద్యోగులను రద్దుచేసి సింగరేణి కార్మిక కుటుంబాలకు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సాహసోపేతంగా తిరిగి కారుణ్య నియామకాల పేరిట కార్మికుడి వారసులకు ఉద్యోగాలను పునరుద్ధరించారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ప్రతినెలలో రెండు మెడికల్ బోర్డ్ నిర్వహించి అధిక సంఖ్యలో కారణ్య ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఏఐటియుసి, ఐఎన్టియుసి సంఘాలు కూడా సింగరేణి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, వీరి మాటలు నమ్మిన కార్మికులు మోసపోయారన్నారు. గత సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు నిర్వహించకుండా కార్మికుల జీవితాలతో సింగరేణి యజమాన్యం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని అగ్రహం వ్యక్తం చేశారు. కారుణ్య నియమకాలలో అవినీతి, అక్రమాలు జరిగాయని వీటిపై ఏసీబీ, విజిలెన్స్ విచారణ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించారని, విచారణ పేరుతో మెడికల్ బోర్డు నిర్వహణకు నిలిపివేయడం సరైనది కాదని పేర్కొన్నారు. తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి అర్హులైన వారందరినీ అన్ ఫిట్ చేసి వారి వారసులకు ఎలాంటి జాప్యం లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ అండ్ ఫిట్ చేయబడిన కార్మికుడి వారసులు సింగరేణి నియమ నిబంధనల మేరకు అర్హత కలిగి, ఉద్యోగ నియామకాల కోసమే ఎదురుచూస్తున్న వారికి తక్షణమే ఉద్యోగ నియమాక ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. జూలై, నవంబర్ నెలలో అర్హత కలిగి అనారోగ్యంతో విధులు నిర్వహించలేని కార్మికులకు అన్ ఫిట్ చేయలేదని, వారికి తిరిగి మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. విజిలెన్స్, మారుపేరుల సమస్యను కూడా పరిష్కరించాలని, మెడికల్ బోర్డు రద్దుకై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను విరమించుకోవాలని కోరారు. గత సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న రెండు వేల పైగా కార్మికులకు న్యాయం చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రూ. 50 వేల కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే రాబట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దండు సారయ్య, నాయకులు అబ్దుల్ నబి, లంజపల్లి రాంబాబు, యండి షాకీర్, ముఖేష్ పాసి, ఇమ్రాన్, బజార్ సత్యనారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల హామీతో డబుల్ బెడ్‌రూమ్ ఆక్రమణ ఖాళీ

- మూడు నెలల్లో లబ్ధిదారుల ఎంపిక





**పాల్వంచ, మార్చి 30, ప్రజాజ్యోతి:** పాల్వంచ పట్టణంలోని నవభారత్ గాంధీ నగర్ ప్రాంతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఆక్రమించి రెండు రోజులుగా నివాసం ఉన్న నిరుపేదలు, అధికారుల హామీతో ఆక్రమణలను స్వచ్ఛందంగా ఖాళీ చేశారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనకు స్పందించిన అధికారులు, సిపిఎం నాయకులతో కలిసి పేదల సమక్షంలో చర్చలు జరిపారు.ఈ చర్చల్లో జిల్లా పిడి, ఆర్డిఓ, తహసీల్దార్ పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దొడ్డ రవికుమార్, పట్టణ నాయకుడు తులసిరామ్ తదితరులతో కలిసి అధికారులు బహిరంగంగా మాట్లాడారు. నిలిచిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.33 ప్రకారం కొత్త టెండర్లు పిలిచి పునఃప్రారంభిస్తామని తెలిపారు. మూడు నెలల్లో ఆందోళనలో పాల్గొన్న నిరుపేదల నుండి దరఖాస్తులు స్వీకరించి, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఆందోళన కొనసాగితే పనులు ఆలస్యమవుతాయని, కొంత సమయం ఇవ్వాలని ప్రజలను కోరారు. దీనికి అంగీకరించిన నిరుపేదలు అక్కడి నుండి వెళ్లిపోయారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దొడ్డ రవికుమార్ మాట్లాడుతూ, అధికారుల హామీ ప్రకారం మూడు నెలల్లో లబ్ధిదారుల ఎంపిక జరగాలని, లేకపోతే మళ్లీ ఆక్రమణకు దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికే పేదలు ఇళ్ల కోసం అనేకసార్లు ఆందోళనలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే. సత్య, వి. సత్యవాణి, క్రాంతి, సులోచన, మాధవి, వింజరాములు, ఎస్.కె. గౌసియా తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు రేషన్ షాపులు కేటాయించాలి



**టేకులపల్లి,మార్చి30,ప్రజాజ్యోతి :**తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు రేషన్ షాపులకు యువకులకు కేటాయించాల ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ కృష్ణ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంతమంది రేషన్ డీలర్లు తమకు కేటాయించిన దుకాణాలను స్వయంగా నిర్వహించకుండా, ఇతరులకు అప్పగించి, వారు వేరే పనులు చేస్తున్న విషయం మాకు విశ్వసనీయమైన సమాచారం వచ్చింది అని ఆయన తెలిపారు. కొంత మంది వ్యక్తులు ఒకటి కంటే ఎక్కువ (4 నుండి 5 వరకు )రేషన్ దుకాణాలను నిర్వహించారు.ఈ పరిస్థితి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉండడమే కాకుండా,ప్రజలకు అందాల్సిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్ )సేవలలో అవ్యవస్థలకు దారితీస్తోంది అని ఆయన అన్నారు. అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఒకటి కంటే ఎక్కువ రేషన్ దుకాణాలు నిర్వహిస్తున్న డీలర్లపై సమగ్ర విచారణ జరపాలి.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన డీలర్లపై చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్,చుంచుపల్లి మండల అధ్యక్షులు భూక్య రాంబాబు నాయక్, సీతారాం నాయక్, హత్తి రామ్ నాయక్, కృష్ణా నాయక్,శివా నాయక్,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు న్యాయం చేయాలి

- సిఐటియు ఆందోళన
- అక్రమ అరెస్టులకు నిరసనగా తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**దమ్మపేట, మార్చి 30(ప్రజాజ్యోతి):** ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.18 వేల వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర రాజధానిలో ఆశా వర్కర్ల సమస్యలపై ఆందోళన చేపట్టిన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల భాస్కర్ సహా ఇతర నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం దమ్మపేట తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సునీత అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆశా వర్కర్లు ప్రజలకు కీలక వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ, వారికి కనీస వేతనాలు, ప్రోత్సాహకాలు సక్రమంగా అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, పని భారం ఎక్కువగా ఉండడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం సమస్యలను పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తమ హామీలను నిలబెట్టుకుంటుందని ఆశించిన ఆశా వర్కర్లకు నిరాశే మిగిలిందని విమర్శించారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఐక్యతే ప్రధాన ఆయుధమని, అన్ని ఆశా వర్కర్లు ఒకటిగా నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శారద, రాధా, శ్రీలత, సంధ్య, రజిని, రమణ, నాగమణి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# శుభకార్యాలు,పరామర్శలు,నివాళులతో బిజీగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, మార్చి 30(ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు సోమవారం పలు కార్యక్రమాలలో పాల్గొని బిజీగా గడిపారు. స్థానిక నాయకులతో కలిసి వివిధ శుభకార్యాలు, పరామర్శ కార్యక్రమాలు, సంతాప కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దమ్మపేట గ్రామం , కొత్తపేట కాలనీకి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మాజీ ఈనాడు రిపోర్టర్ గోళ్ల వెంకటేశ్వర్లు (జీపీ) అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల ఖమ్మంలోని ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయన ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటుండగా, వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని సూచించారు . చిలకా సాయిబాబు–సుజాత దంపతుల పిల్లల ఓణీల ,పంచల వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. దమ్మపేట మండల టీడీపీ అధ్యక్షుడు వలిపాషా మాతృమూర్తి మరణించడంతో వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాంగ్రెస్ నాయకుడు పసుమర్తి చిన్నబాబు అకాల మరణం చెందడంతో వారి నివాసానికి వెళ్లి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమాలలో మాజీ సర్పంచ్ దారా యుగంధర్, మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన ఏసుబాబు, మండల యూత్ అధ్యక్షుడు మండవ సత్య, నాయకులు నాగార్జున, అబ్దుల్ జిన్నా, పాకనాటి శ్రీను, వార్డు సభ్యులు శేషాద్రి, రూపా రాంబాబు, బేక్కం వెంకటేశ్వరరావు, సున్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.